www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శనివారం 27, జూలై 2024 పేజీలు: 04



# ఎస్టీ హాస్టల్‌లో వసతులు కరువు..

- అడ్రస్ లేని వార్డెన్?
- ఎస్టి హాస్టల్లో మెనూ పాటించడం లేదు
- అర్ధాకరితో విద్యార్థుల ఇక్కట్లు
- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్, జూలై 26:

ఎస్టి హాస్టల్లో వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని, విద్యార్థుల బాగో గులు చూడవలసిన వార్డెన్ అడ్రస్ లేకుండా ఉంటున్నారని నాగర్ కర్నూల్ జిల్లా భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగ రాజు అన్నారు. శు క్రవారం మండల కేం ద్రంలో ఉన్న ఎస్టి హాస్టల్లో నాగరాజు సందర్శిం చడం జరిగింది. విద్యార్థులతో హాస్టల్ సమస్యలు మిగతా 2లో..



# కాంగ్రెస్ బడ్జెట్‌ను చూసి ఓర్వలేకపోతున్నారు

- కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల పక్షపాతి
- మీ గత ప్రభుత్వంలో ఏం ఒరగబెట్టారు?
- ప్రెస్‌మీట్‌లో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

2లో..



# మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి



- రానున్న ఎన్నికలకు మహిళలు సిద్ధంగా ఉండాలి
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి

తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-జూలై 26:

మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు అన్నారు. శుక్రవారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తొర్రూరు,రాయపర్తి, పెద్దవంగర మండలాల్లోని వివిధ గ్రామ మహిళ అధ్యక్షురాలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఎన్నికలకు మహిళ లోకం సిద్ధంగా ఉండాలన్నారు. స్థానిక సంస్థల ఎన్ని కలు, మున్సిపాలిటీ ఎన్నికల్లో మహి ళలు సత్తా చాటేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకో వాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సంక్షేమ పథకాలు మహిళల పేరిట అమలు చేస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మిగతా 2లో..





## బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వివాహం చేసుకునే నిమిత్తం సెలవులో వెళ్ళిన కలెక్టర్ ఆదర్శ్ సురభి శుక్రవారం విధుల్లో చేరి బాధ్యతలు చేపట్టారు. జూలై 4 నుంచి సెలవులో వెళ్ళగా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంచిత్ గంగ్వార్ ఇన్చార్జి కలెక్టర్ గా విధులు నిర్వహించారు. వివాహ అనంతరం సెలవులు ముగించుకొని వచ్చిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభికి ఆయన బాధ్యతలు అప్పగించి అభినందనలు తెలిపారు.



## జిల్లా ఎస్పీ రావుల గిరిధర్‌కు జర్నలిస్టుల ఘన సన్మానం

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రావుల గిరిధర్ ను స్థానిక సీనియర్ జర్నలిస్టులు శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ గిరిధర్ మాట్లాడుతూ సమాజ పోకడలను సక్రమ పద్ధతిలో పయనించేందుకు జర్నలిస్టులు, పోలీసు శాఖ సమన్వయంతో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జర్నలిస్టులు శ్రీనివాస యాదవ్, సతీష్, జానీ, శ్రీనివాస రావు, రాజు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగ ఫలహారం బండి ఊరేగింపులను శాంతియుతంగా జరుపుకోవాలి

- బోయిన్‌పల్లి స్టేషన్ పరిధిలో ఉండే ఆలయాల నిర్వాహకులకు ఆదేశాలు ఇస్తున్న ఏసిపి

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 26:**

బోనాల పండుగ ఫలహారం బండి ఊరేగింపులను శాంతియుతంగా సజావుగా జరుపుకోవాలని, ఆలయ నిర్వాహకులకు ఏసిపి గోపాలకృష్ణ తెలిపారు. శుక్రవారం నాడు బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని దేవాలయాల నిర్వాహకులతో ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏసిపి గోపాలకృష్ణ హాజరై ఆయన మాట్లాడుతూ.. ఆదివారం బోనాల పండుగ, సోమవారం ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియమ నిబంధనలు పాటించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సర్దార్ నాయక్, ఎస్ఐలు, పోలీస్ స్టేషన్ సిబ్బంది, దేవాలయాల నిర్వాహకులు అశోక్ కుమార్, రామారావు, రాజు యాదవ్ పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి





(మొదటిపేజీ తరువాయి..)

మహిళలకు పెద్ద పీట వేస్తుందని, మహిళలు రాజకీయల్లో రాణించాలని కొనియాడారు, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మహిళలు కీలకంగా వ్యవహరించారని తెలిపారు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్లేలా మహిళా కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హమ్య నాయక్,తొర్రూరు, రాయపర్తి, పెద్ద వంగర మండలాల అధ్యక్షులు సుంచు సంతోష్, ముద్దసాని సురేష్, రవీందర్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,మహిళ బ్లాక్ అధ్యక్షులు పింగిలి ఉష,వివిధ మండలాల మహిళ అధ్యక్షులు బూర్గుల ప్రశాంతి, చిలుక దేవేంద్ర, ఊగ మునిత,మహిళా నాయకులు హరిత, వెలుగు మహేశ్వరి, అనిత, రాణి, యశోద, గ్రామ మహిళ అధ్యక్షులు తదితరులు, పాల్గొన్నారు.



## ఎస్టీ హాస్టల్‌లో వసతులు కరువు

(మొదటిపేజీ తరువాయి..)

అడిగి క్షుణంగా తెలుసుకున్నారు. ఈ హాస్టల్లో 120 ంంది విద్యార్థులు 80, 90 కిలోమీటర్ల దూరం నుండి కుటుంబానికి తల్లిదండ్రులకు దూరమై చదువు కోసం రావడం జరిగిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు పై విద్యార్థుల భవిష్యత్తుపై తల్లిదండ్రులు కలలుగానే రీతిలో ఉంటే, ఇక్కడి హాస్టల్లో కనీస మౌలిక వసతులు వసతులు లేకపోవడం బాధాకరంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్లో 16 బాత్రూంలు ఉండగా 2బాత్రూంలు మాత్రమే వాడకంలోకి ఉన్నాయని తెలిపారు. వాటర్ ట్యాంకు రెండు సంవత్సరాల నుంచి పని చేయడం లేదని ఆయన ఆరోపించారు. హాస్టల్లో ఉన్నటువంటి ఒక బోరు మోటర్ చేతి పంపు రెండు కూడా నిరుపయోగంగా ఉండడంతో విద్యార్థులు కాలకృత్యాలు తీర్చుకోవడానికి ఆపసోపాలు పడుతున్నారని ఆయన వార్డెన్‌పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. విద్యార్థులకు ప్రతిరోజు ఇవ్వాల్సిన మెనూను స్కూల్ ఓపెన్ అయినప్పటినుండి ఇవ్వడం లేదన్నారు. వార్డెన్ స్థానికంగా హాస్టల్ లో లేకపోవడం విద్యార్థులకు రాత్రివేళ ప్రమాదవశాత్తు ఏమన్నా జరుగుతే దానికి బాధ్యత ఎవరు వహిస్తారని ప్రశ్నించారు. విద్యార్థులకు స్టడీ అవర్స్ ఎవరు నిర్వహిస్తారని వాడన్ రాములు ఈ విషయంపై చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. నేటి నుండి అయినా విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి హాస్టల్స్ ను తనిఖీ చేసి విద్యార్థుల సమస్యలను గుర్తించి పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎర్ర గిన్నెల వెంకటాచారి, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ బడ్జెట్‌ను చూసి ఓర్వలేకపోతున్నారు

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)–చారగొండ వెంకటేష్, జూలై 26:**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ను చూసి బీఆర్ఎస్ పార్టీ నేతలు ఓర్వలేకపోతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. కాంగ్రెస్ అంటేనే వ్యవసాయ రంగానికి పెద్దపీట ఉంటుందన్నారు. అచ్చంపేట పట్టణంలోని శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ.. తెలంగాణ రైతాంగానికి ఆపన్నహస్తం, రుణమాఫీ చేసిన ప్రభుత్వానికి రుణపడి ఉంటామంటున్న ప్రతీ రైతు కుటుంబం అర్షధ్వనాలు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రజల ఆకాంక్షలు , రాష్ట్రాభివృద్ధి, పేదల సంక్షేమాన్ని సమన్వయం చేసుకుని రూపొందించిన బడ్జెట్ అని తెలిపారు. 2024 – 25 సంవత్సరానికి తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ రూ. 2,91,159 కోట్లు కేటాయించడం ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా అన్నారు. మన ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూ, అన్నదాతకు ఆలంబనగా నిలుస్తూ, ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ నూటికి నూరు శాతం రైతుల పక్షపాతిగా బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. ఆరు గ్యారెంటీలకు హామీ పత్రం ఈ బడ్జెట్ ఆర్బాటకు అంకెలు కాదన్నారు. వాస్తవపు లెక్కల బడ్జెట్ ఈ ప్రవేశ బడ్జెట్ అని తెలిపారు. కేంద్ర వివక్ష.. గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసాల మధ్య.. తెలంగాణ ఆకాంక్షలు నెరవేర్చేలా.. ఈ బడ్జెట్ రూపొందిం చిన డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, వారి బృందానికి ప్రత్యేకంగా అభినందనలు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన అహంకారపూరితమైన మాటలు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై అనవసరమైన రాధాతనం చేయడం కెసిఆర్‌కు సిగ్గుచేటుగా అనిపించలేదా... అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశ్నించారు. మీ గత ప్రభుత్వ హాయంలో ఇచ్చినటువంటి ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేక, ప్రజలకు మాయమాటలు చెప్పి పది సంవత్సరాలు కాలయాపన చేసింది మీరు కారా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలకు అమలు గాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసినటువంటి మాజీ సీఎం కేసీఆర్ కే..ఈ అద్భుత ఘనత దక్కిందన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మొన్న మాజీ సీఎం కెసిఆర్ ఇష్టానుసారంగా బడ్జెట్ సమావేశాలపై మాట్లాడడంపై నీకు సిగ్గుచేటుగా అనిపించలేదా అని మండిపడ్డారు. మొన్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పిన ఇంకా మార్పు రాలేదని మండిపడ్డారు. ఈ బడ్జెట్ 100% రైతు సంక్షేమానికే, తెలంగాణ ప్రజల సంక్షేమం కొరకే రూపొందించిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలు ప్రగాఢ విశ్వాసంతో కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉన్నారన్నారు.



# ఉచిత విద్య పై జీవో జారీకి ప్రత్యేక కృషి

**- టీ యూడబ్ల్యూజే (ఐజెయు) రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి చారకొండ వెంకటేష్ (నేటి ఫోకస్ న్యూస్) జూలై 26:



జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తూ వాటిని సాధించుకునే దిశగా ముందుకు వెళ్తామని టి యు డబ్ల్యూ జె ఐజేయూ రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ అన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట ప్రెస్ క్లబ్ లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. అక్రిడేషన్ కార్డు ప్రతి ఒక్కరికి ఉండాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) పాటుపడుతుందన్నారు. జర్నలిస్టు వృత్తి అతి పవిత్రమైనదని దానిని ఆగౌరవ పరచకుండా ప్రజా సంక్షేమం కోసం మన వంతు పాత్ర పోషించాలని ఆయన అన్నాడు.

**....ఉచిత విద్యపై జీవో కోసం ప్రత్యేక కృషి....**

జర్నలిస్టు కుటుంబాల పిల్లల కోసం ప్రభుత్వమే ఒక జీవోను విడుదల చేసి ఉచిత విద్యను అందించేలా రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ సూచన మేరకు త్వరలో ప్రెస్ అకాడమీ చైర్మన్ సీఎంతో చర్చించనున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అక్రిడేషన్ కార్డుల జారీ మూడు నెలల వాయిదా వేయడానికి ప్రధాన కారణం అదే కార్డులో హెల్త్ కార్డు అంశాన్ని చేరుస్తూ అది అమలయేలా రూపకల్పన జరిగేందుకు కృషి చేస్తున్నామన్నారు. అలాగే దీర్ఘకాలికంగా ఉన్న పాత్రికేయుల సమస్య ఇంటి స్థలాల పంపిణీ జరిగేలా మండల, తాలూకా, జిల్లాల పాత్రికేయులకు ప్రభుత్వం స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వానికి ప్రతిపాదన పంపారని, అది కూడా త్వరలోనే పరిష్కారం అయ్యే అవకాశం ఉందన్నారు.

**....రాష్ట్రంలో మొదటిసారి శిక్షణ తరగతులు..**

ప్రెస్ అకాడమీ ద్వారా రాష్ట్రంలో మొదటిసారిగా నల్లమల్ల ప్రాంతంలోని జర్నలిస్టుల కోసం రెండు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించేందుకు ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి సానుకూలంగా ఉన్నారన్నారు. అందుకు స్థానికంగా ఉన్న పాత్రికేయులందరూ యూనియన్లతో సంబంధం లేకుండా సమన్వయంతో ముందుకు వచ్చినట్లయితే రాబోయే రెండు నెలల్లో శిష్యుల తరగతుల నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములు నాయక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్ణయ్య, కౌన్సిల్ సభ్యుడు శ్యాంసుందర్, అక్కడేషన్ కమిటీ మెంబర్స్ కొండపల్లి మాధవరెడ్డి, పవన్ కుమార్, శేఖర్, కృష్ణయ్య, వెంకటయ్య, తదితరులు ఉన్నారు.




# మధ్యాహ్న భోజనంలో పురుగులు

**- కుళ్లిపోయిన కూరగాయలతో కూరలు వండుతున్నారని విద్యార్థుల ఆవేదన**

తిప్పర్తి (నేటి ఫోకస్ న్యూస్) - జులై 26 :



తిప్పర్తి మండల కేంద్రంలో టి.ఎస్ మోడల్ స్కూల్ నందు మధ్యాహ్న భోజనంలో పురుగులు, గత పది సంవత్సరాలుగా ఇదే వైనం అంటున్న విద్యార్థులు, పిల్లలకు మధ్యాహ్నం భోజన పథకంలో పురుగులు వస్తున్నాయని పిల్లలు ఆవేదన చెందుతున్నారు. సరిగా మెనూ పాటించటం లేదని ఇస్తానుసారంగా మెనూ పాటించకుండా పిల్లలకు భోజనాలు పెడుతున్న వైనం, గతి లేక వచ్చరు స్కూల్ కి అంటున్న మధ్యాహ్న భోజన నిర్వాహకులు, భోజనం బాలేదు అంటే దురుసుగా ప్రవర్తిస్తున్న వంటలక్క, ఇప్పటికైనా అధికారులు స్పందించి మాకు నాణ్యమైన భోజనం పెట్టాలి అని పిల్లల ఆవేదన, పలుమార్లు ప్రిన్సిపాల్ హెచ్చరించిన వాళ్ళ తీరు మారలేదు అని వాపోతున్నారు.

# యువత స్వశక్తితో ఎదగాలి

ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్) జులై 26




శుక్రవారం నాడు సదాశివపేట పట్టణంలో బస్టాండ్ వద్ద మొబైల్ షాపును ఎమ్మెల్యే చింత ప్రభాకర్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈద్గా కమిటీ అధ్యక్షులు అక్బర్ హుస్సేన్ తనయుడు ఆర్ఎస్ మొబైల్స్ షాపును ఎమ్మెల్యే చింత ప్రభాకర్ చేతుల మీదుగా ప్రారంభించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వశక్తితో ఎదగాలని వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలన్నారు. యువత స్వయం ఉపాధి కింద కష్టపడి నట్లయితే వ్యాపార రంగంలో రాణించినట్లయితే యువత మరింత అభివృద్ధి చెందినట్లయితే వారి వల్ల మరొకరికి ఉపాధి చేకూరుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, కౌన్సిలర్లు శ్రీశైలం, జున్ను, శమీ, ముబిన్, వీరేశం, విద్యాసాగర్ రెడ్డి, కలీం, జలీల్, గౌస్ పాషా, మక్సోద్, రియాజ్ భాయ్ పాల్గొన్నారు.

# శాఖాహార ర్యాలీని జయప్రదం చేయండి

**బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్**

ఫోకస్ న్యూస్ ప్రతినిధి (స్టేట్ కోఆర్డినేటర్) జూలై : 26



సంగారెడ్డి జిల్లా, సదాశివపేట పట్టణంలో ఇన్స్టంట్ పిరమిడ్ ను సందర్శించిన గ్రేట్ మాస్టర్ దామోదర్ రెడ్డి గారిని హృదయపూర్వకంగా ఆహ్వానం పలికిన బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ పత్రీజీ ఆశయాల సాధన మేరకు నిరంతరం ధ్యాన ప్రచారంలో భాగంగా శాఖాహార జగత్ నిర్మాణ ఏర్పాటు కోసం ముందుండి నడిపిస్తున్న గ్రేట్ పిరమిడ్ మాస్టర్ దామోదర్ రెడ్డి గారికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పిరమిడ్ ధ్యానులందరూ సుభాష్ పత్రీజీ గారి ఆశయాలతో ముందుకెళ్తూ సంగారెడ్డి పట్టణంలో 28వ రోజున జరగబోయే శాఖాహార ర్యాలీని జయప్రదం చేయాలని కోరుతూ శాఖాహార జగత్ నిర్మాణానికి తోడ్పడాలని తెలియజేశారు. అదేవిధంగా సంగారెడ్డి జిల్లాలో అతిపెద్ద పిరమిడ్ క్షేత్రం నిర్మాణానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఈ యొక్క శాఖాహార జగత్ ప్రచార కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పులి సంఘప్ప గౌడ్, పిరమిడ్ మాస్టర్ అశోక్, సాయి కిరణ్ గౌడ్, సైదులు మాస్టర్, ఇన్స్టెంట్ పిరమిడ్ ధ్యానులు మరియు ప్రచారంలో భాగంగా సంగారెడ్డి జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ పురోహిత అర్చక సంఘం ఎన్నిక

మహబూబాబాద్(నేటి ఫోకస్ న్యూస్)జూలై 26

విశ్వబ్రాహ్మణ అర్చక మహబూబాబాద్ జిల్లా విశ్వబ్రాహ్మణ అర్చక సంఘం అధ్వర్యంలోనూతన కమిటీ ఏర్పాటు చేశారు. గురువారం స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం ప్రాంగణంలో ఉన్నటువంటి ఫంక్షన్ హాల్లో ఎన్నికలు నిర్వహించడం జరిగాయి ఎన్నికలలో నూతన కార్యవర్గం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బ్రహ్మశ్రీ దూది కట్ల ప్రకాశాచార్యులు ప్రధాన కార్యదర్శి గుండోజు వాసుదేవా చార్యులు కోశాధికారి పత్తిపాక కుమారస్వామి గారు ఓటింగ్ ద్వారా ఎన్నుకోవడం జరిగినది నూతన కార్యవర్గానికి విశ్వబ్రాహ్మణ అర్చక సంఘం తరఫున విశ్వబ్రాహ్మణ పురోహితులకు సన్మానించడం జరిగింది. అందులో భాగంగా ముఖ్య అతిథులు బ్రహ్మశ్రీ రామడుగు నరసింహాచార్యులు. బ్రహ్మశ్రీ గుండోజు నాగార్జున చార్యులు. బ్రహ్మశ్రీ కారేపూడి కృష్ణమూర్తి. బ్రహ్మశ్రీ ఇటికెల విశ్వ ప్రకాశా చార్యులు. దోనోజు పరిపూర్ణాచార్యులు. సమ్మి సనాతన చార్యులు. విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘాలు పాల్గొన్నారు..

# పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం మన అందరి బాధ్యత

**- ప్లాస్టిక్ కవర్ల నియంత్రణకు అందరూ సహకరించాలి**

**- మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి**

మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) - జులై 26

మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న మరో స్వచ్ఛంధ కార్యక్రమం నియోజకవర్గంలో ప్లాస్టిక్ కవర్ల నియంత్రణ, ఈ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడలోని ప్లాస్టిక్ కవర్స్ హెూల్సేల్ వ్యాపారులను మరియు మార్కెట్ లోని కూరగాయలు వ్యాపారులను కలసి ఆగస్టు 1వ తేదీ నుండి ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని మరియు అమ్మకాలను పూర్తిగా తగ్గించాలని , 7వ తేది వరకు మార్కెట్ లో ప్లాస్టిక్ కవర్ అనేది లేకుండా చేయాల్సిన బాధ్యత మీదే. ఆగస్టు 15వ తేది వరకు మిర్యాలగూడ నియోజకవర్గం పూర్తి ప్లాస్టిక్ కవర్ల రహితంగా మారాలని దాని కోసం మాతో పాటు మీరు కూడా సహకరిస్తే అందరం కలసి మిర్యాలగూడ నియోజకవర్గం పర్యావరణ పరిరక్షణలో భాగం అవ్వాలి అని అన్నారు.



# తెలంగాణ కళావేదిక మిర్యాలగూడ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా వల్లపుదాసు మధు నియామకం

**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) – జూలై 26 :**

తెలంగాణ ఉద్యమం ఉధృతం గా జరుగుతున్న సందర్భంలో సాంస్కృతిక ఉద్యమాన్ని తన ఆట, డప్పు ద్వారా ప్రజల్లోకి తీసుకవెళ్లడంలో ప్రముఖ పాత్ర పోషించిన వేములపల్లి మండలం సల్కునూర్ గ్రామానికి చెందిన వల్లపుదాసు మధు ను తెలంగాణ కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు నకిరేకంటి కిరణ్ కుమార్ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం లో కీలక పాత్ర పోషించిన కళాకారులకు గత ప్రభుత్వంలో తెలంగాణ సాంస్కృతిక సారధి పేరు మీద 550 ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. ఇచ్చిన ఉద్యోగాలలో ఎక్కువ శాతం తెలంగాణ ఉద్యమానికి సంబంధం లేని అనర్హులకు ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. కీలకంగా తెలంగాణ ఉద్యమంలో పనిచేసి అర్హులు అయిన మా ఉద్యమ కళాకారులకు అన్యాయం చేయడం జరిగింది. ఈ విషయంలో గత ప్రభుత్వాన్ని 10 సంవత్సరాలుగా తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నా స్పందన లేకుండా పట్టించుకోకుండా మేము చేసే ఉద్యమాలను అణిచివేసి నానా ఇబ్బందులు పెట్టడం జరిగింది. గత ప్రభుత్వం గద్దె దిగాలని మరొక ఉద్యమాన్ని తెలంగాణ కళా వేదిక ఆధ్వర్యంలో చేయడం జరిగింది. గత ప్రభుత్వం పోయింది, ఇప్పుడు ప్రజా పాలన మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో మాకు న్యాయం జరుగుతుంది అని ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నాము. అందుకు మా మీద ఈ



ప్రభుత్వం సానుకూలంగా ఉండడం హర్షనీయం నా నియామకానికి సహకరించిన రాష్ట్ర కార్యదర్శి గజవెల్లి ప్రతాప్, రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి జవ్వాజి ప్రవీణ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి కాటేపాక శంకర్, నల్గొండ జిల్లా అధ్యక్షులు కార్యదర్శి పందిరి సైదులు, పాలడుగు ఆంజనేయులు, అంకెపాక కోటేష్, కందుకూరి సుదర్శన్, వల్లంపట్ల అబ్రహం, రెమడాల శ్రీనివాస్, నకిరేకంటి వేణు, తదితరులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. సంఘం బలపడడం కోసం అహర్నిశలు పనిచేస్తానని వల్లపుదాసు మధు తెలియజేయడం జరిగింది.



## రెవెన్యూ డివిజనల్ కార్యాలయం ఆవరణంలో చెట్లు నాటిన ఆర్డీవో మాధవిలత

**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ జులై 26**

అచ్చంపేట రెవిన్యూ డివిజనల్ ఆఫీసు ఆవరణములో ఆర్ డి ఓ మాధవిలత ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది మరియు రైతులతో కలిసి అదేవిధంగా వాసన్, కోనేరు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో పూల చెట్లతోపాటు పండ్ల చెట్లను నాటడం జరిగినది. ఈ కార్యక్రమంలో నాయబ్ తాసిల్దార్ రాములు , స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మేఘవర్ధన్ రెడ్డి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## కార్గిల్ విజయోత్సవ దినోత్సవ ర్యాలీ నిర్వహించిన విద్యార్థులు

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి పోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ జులై 26**

కార్గిల్ విజయ దినోత్సవం ప్రతి ఏటా జూలై 26న దేశవ్యాప్తంగా ప్రజలు జరుపుకుంటారు 1999 జులై 26న భారతదేశ సైన్యం పాకిస్తాన్ సైన్యంపై విజయం సాధించిన దానికి గుర్తుగా ఈ దినోత్సవాన్ని నిర్వహించుకుంటారు. దానికి గుర్తుగానే అచ్చంపేట పట్టణంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించిన జీఎన్ఆర్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ విద్యార్థులు. ఈ కార్యక్రమంలో చిన్నారులు సైనిక వేషధారణ ధరించి అబ్బురపరిచినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధినేత వై.హలరాజు , వైస్ ప్రిన్సిపాల్ కన్నె.రమేష్, ఇన్చార్జీలు ఎస్.కె గౌస్ పాషా, సనమేహర, వ్యాయామ ఉపాధ్యాయులు అయిన కే.వినోద్ కుమార్, కె.నరేష్,పూజ మరియు ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు

## ఆగస్టు 9న ఢిల్లీలో జరిగే మాదిగ మహాధర్నాను విజయవంతం చేయండి



**మాడుగులపల్లి (నేటి ఫోకస్ న్యూస్) – జులై 26 :**

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గౌరవ శ్రీ మేడి పాపన్న మాదిగ ఆధ్వర్యంలో ఈ పార్లమెంటు వర్షాకాల సమావేశంలో ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 9న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగే మాదిగ మహాధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ నల్లగొండ జిల్లా కేంద్రంలోని హోటల్ సవేరా లో కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు రామంజి సైదులు మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యులు కత్తుల తులసిదాస్ మాదిగ, జాతీయ కార్యదర్శి మేడి నరసింహ మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూకపంగు కాశయ్య మాదిగ, రాష్ట్ర కార్యదర్శి కుద్తాల నాగయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ నల్గొండ నియోజకవర్గ ఇన్చార్జ్ పుల్లెంల ఏడుకొండల మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి ఎర్రోళ్ల శ్రీను మాదిగ, ఉద్యోగ సంఘం నాయకులు ఆదిమూల్ల ఎల్లయ్య మాదిగ, జిల్లా నాయకులు పరంజి రంజిత్ మాదిగ, వేములపల్లి మండల అధ్యక్షులు వల్లపుదాసు కిరణ్ మాదిగ, కరుణాకర్ మాదిగ, వంగూరి యాదగిరి మాదిగ, కొండేటి చంద్రయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో పారిశుధ్య కార్యక్రమం

### గుజ్జపు మచ్చేందర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చైర్మన్: నారాయణఖేడ్

**ఫోకస్ న్యూస్ పాతినిధి సిర్గాపూర్ జులై. 26:**



మండలంలో ర్యాకాల్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల అదనపు తరగతి గదులు మరియు సైన్స్ ల్యాబ్ గదులలో కొందరు ఆకతాయిలు మద్యం తదితర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తూ పాఠశాల తరగతి గదులను చెత్తాచెదారంతో విద్యార్థులకు ఇబ్బందికరంగా తయారుచేసిన దుస్థితిని గ్రామ విద్యావంతులు నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు గుజ్జపు మచ్చేందర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చైర్మన్ గుజ్జపు మచ్చేందర్ గారి దృష్టికి తీసుకురాగా వారు నేడు అక్కడ పారిశుధ్య కార్యక్రమం నిర్వహించి తరగతి గదులను శుభ్రం చేయించారు అనంతరం గ్రామ కూడలి నుండి పాఠశాల వరకు గల రోడ్డు ఘుతుకులతో ఉండగా రోడ్డు మరపతులు చేయించినారు. అదేవిధంగా ఉపయోగానికి నోచుకోలేకున్నా పాఠశాల గ్రౌండును జెసిబి తో చదును చేయించి విద్యార్థులకు ఆడుకునే సౌలభ్యని చేకూర్చినారు.ఈ చర్యను చూసి పాఠశాల శుభ్రత కొరకు గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికుడిని నియమించడం సంతోషకరం. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్ నాయక్,మాజీ సర్పంచ్ అంజయ్య,మాజీ విద్య కమిటీ చైర్మెన్ జ్ఞానేశ్వర్,%ూ+ఎవీ% గోపాల్,%దీ=ూ% గ్రామ పార్టీ అధ్యక్షులు సాయ%ఱ% గౌడ్,పండరి గైని ,విట్టల్, నర్సింలు,సాయిలు,తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా గొల్ల కురుమల బోనాల పండుగ

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ ) జులై : 26**



సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో ఆరో వార్డ్ శ్రీ కృష్ణ నగర్ కాలనీలో గొల్ల కురుమల బోనాల పండుగ శ్రీ కృష్ణ నగర్ కాలనీలో గొల్ల కురుమల ఆధ్వర్యంలో బోనాల పండుగ నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో టీజీ ఐఐసీ చైర్మన్ శ్రీ నిర్మల జయప్రకాశ్ రెడ్డి గారు ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గడిల రామిరెడ్డి పట్టణ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ మండల అధ్యక్షులు సిద్ధన్న మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ కౌన్సిలర్లు గుండు రవి నాగరాజుగౌడ్ లక్ష్మీ ప్రసన్న శంకర్ గౌడ్ చిరు ప్రేమ్ మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పట్నం సుభాష్ కదారి అంజి గురుకుల నాగరాజు ఆత్మకూరు రాజు విజ్జు యాదవ్ మల్లేష్ యాదవ్ నరేందర్ యాదవ్ కళ్యాణ్ రాజ్ ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా దున్నపోతుల ఆటలు కనువిందు చేశాయి కాలనీ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు